నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

మంగళవారం 4 జూలై 2023 TUESDAY, JULY 4, 2023 | WARANGAL HANUMAKONDA | పేజీలు PAGES : 16









- ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద బయోమెట్రిక్
- డీలర్ థంబ్ వేస్తేనే కోటా విడుదల
- అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వ చర్యలు
- హనుమకొండ జిల్లాలో 2,28,216 రేషన్ కార్డులు
- రెండు ఎంఎల్ఎస్ పాయింట్లలో అమలు

2లో



# వేలిముద్ర వేయాల్సిందే..




రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టింది. ఇప్పటికే రేషన్ షాపుల్లో ఈ-పాస్ యంత్రాలు, బయోమెట్రిక్ విధానంతో కార్డుదారులకు బియ్యం అందజేస్తుండగా తాజాగా ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద బయోమెట్రిక్ విధానాన్ని తీసుకొచ్చింది. రేషన్ డీలర్లు వేలి ముద్ర వేస్తేనే కోటా విడుదలయ్యే కొత్త విధానం ఈనెల నుంచి హనుమకొండ జిల్లాలో రెండు ఎంఎల్ఎస్ పాయింట్లలో అమలవుతోంది. జిల్లాలో 414 రేషన్‌షాపులు ఉండగా మొత్తం 2,28,216 ఆహార భద్రత కార్డులు ఉన్నాయి. వారికి ప్రతినెల సుమారు 30వేల క్వింటాళ్ల బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోంది.

- హనుమకొండ, జూలై 3



నాలుగు క్వింటాళ్ల రకరకాల కూరగాయలు, ఆకు కూరల అలంకరణలో భద్రకాళి అమ్మవారు

# శాకంబరీ.. శరణం

- తీరొక్క కూరగాయల అలంకరణలో భద్రకాళి
- చివరి రోజు ఆలయానికి పోటెత్తిన భక్తులు
- దర్శించుకున్న పలువురు ప్రముఖులు
- నవరాత్రోత్సవాలు పరిసమాప్తం

12లో



లబ్ధిదారుకు ఎలక్ట్రిక్ వీల్‌చైర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

## దివ్యాంగులకు రాష్ట్ర సర్కారు అండ

- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- ఇద్దరు లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ వీల్ చైర్ల అందజేత

3



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, చిత్రంలో చీఫ్ విప్ వినయ్‌భాస్కర్, కుడా చైర్మన్ సుందర్‌రాజ్

## తెలంగాణ బాహుబలి సీఎం కేసీఆర్

- బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణకు శ్రీరామరక్ష
- తెలంగాణ ఇవ్వడం కాదు.. గుంజుకున్నాం
- మోసపూరితంగా రాహుల్‌గాంధీ హామీలు : ఎమ్మెల్సీ కడియం
- సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నరు
- కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ప్రకటన చేయాలి : చీఫ్ విప్ దాస్యం

IV

తెలంగాణ రాజకీయాల్లో బాహుబలి సీఎం కేసీఆర్. రాష్ట్రంలో నంబర్ వన్ పార్టీ బీఆర్ఎస్. తెలంగాణకు శ్రీరామ రక్ష బీఆర్ఎస్ పార్టీ అని మాజీ ఉప ముఖ్య మంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. సోమవారం హనుమకొండలోని హరిత కాకతీయలో చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖమ్మం కాంగ్రెస్ సభలో రాహుల్ గాంధీ మాటలన్నీ ప్రజలను మోసం చేసేలా ఉన్నాయని విమర్శించారు. ప్రపంచ మేధావులు అబ్బురపడేలా రూ.80వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తే రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందనడం ఆయన అవగాహనా రాహిత్యమన్నారు. కేంద్రంలోని బీజేపీ తెలంగాణపై వివక్ష చూపుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకుంటోందని ధ్వజమెత్తారు. చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీజేపీ డ్రామాలు ఆడుతోందని, కాజీపేటలో వ్యాగన్ పరిశ్రమ ఎన్నికల స్టంట్ అని విమర్శించారు.

- హనుమకొండ, జూలై 3


